# శ్రీమతికి చీర కొనాలి

## "జగన్నాథ్"

"ఏమండోయ్, ఎలాగూ వెళ్తున్నారు. నా జాకెట్లన్నీ చినిగిపోతున్నవి... నాకు మంచి జాకెట్టు గుడ్డలు తీసుకురండి... అందులో కొంచెము నాజూకైనవే తెండి— మరచిపోరుగదూ..."

"అలాగే చూసుకుందాంలే నాకు తీరుబడివుంటే. నే వెళ్లేదే ఉద్యోగప్రయత్నము కాయె. ఎవరిని ఎప్పుడు కలవాలో, ఎలా కలవాలో నేనే నిర్ణయించుకొని, వాళ్ళ సమయానికి నే కనిపెట్టుకొని కూర్చుండాలాయె. అటువంటప్పుడు తీరికెలా దొరుకుతుందో నీవే చెప్పు. తీరిక దొరికితే తప్పకుండా కొని తెస్తా".

"అదేమిటండోయ్, ఉపోద్ఘాతమంతా తేను అన్న ధోరణిలో నడిపించి, చివరకు తీరికమీద భారముపెట్టి, తప్పకుండా తెస్తానంటున్నారు... ఇంతకీ ఆ పట్టణము పోతే మీకు నామీద ధ్యాసేవుండదుగా... ఇంతకూ మీకు చెప్పడము నాదే పొరపాటు. ఆ మాత్రానికి గూడా మా పుట్టింటివాళ్లే నడగడమా అని మీతో అన్నానుకొని, లేకపోతే యీ సంగతి మీతో కదపక పోదునుగదా... పోనీ మీకు తేవడానికి ఇష్టంలేకపోతే, తేనక్కరలేదులే."

"అదేమిటి అనూ! తీరికచేసుకొని తప్పకుండా తెస్తాను," అని చెప్పిన మాటలు, స్నేహితులతో బాతాఖానీ కొడుతూ, అయ్యరు హోటల్లో కాఫీ తాగుతున్న నాకు, హఠాత్తుగా జ్ఞాపకము వచ్చినవి. కొనడానికిదే సమయమని, మనస్సులో నిర్ణయించుకొని స్నేహితులను వదిలించుకొని బజారులో పడ్డాను... "జాకెట్లేమిటి......టూ సిల్లీ... మంచి చీరకొని తీసుకువెళ్తే ఎంతైనా సంతోషిస్తుంది... చూశావా నీవు నన్ను అనవసరంగా అన్నావుకొని, నాకెప్పుడూ జ్ఞాపకముంటావుసుమా అని ఋజువు చేసినట్లవుతుంది... ఇంతకూ జాకెట్లు లేవన్నదిగా, చీర తీసుకువెళ్తే ఎలా... ఎందుకులే వన్నదిలే... అదంతా ఒక ఫార్సు... లేవంటేనేగాని కొననని... అంతేగా..." కాబట్టి చీర తీసుకువెళ్లడమే మంచిదనుకొని నడిరోడ్డుపై నడుస్తూ ప్రక్కకు చూసేసరికి నల్లటి బోర్డుమీద తెల్లటి అక్షరాలు కనబడ్డాయి. "ఖటావ్ వాయిల్సు, జార్జెట్టు, బెంగుళూరు సిల్కు... వగైరా చీరలు... సరసమైన ధరలు" అని. అరెరే యీ వేళే అంగుకున్న వంటున్నాడు. సరి క్రొత్త రకాలై వుండవచ్చును. అలా అయితే చాలా నాజూగ్గా వుంటాయని అనుకుంటూ మీదకి చూసేసరికి "సిల్కు ఎంపోరియమ్" అని ఆ షాపు సిసలుపేరు తెలియవచ్చింది... "అరరే... యీ షాపువాళ్లేగదూ పెద్ద మడతగాళ్లని మా స్నేహితులు మొన్న మాటల ధోరణిలో చెప్పింది... మా స్నేహితుడు రమణరావు వాళ్ళచెల్లికి చీర కొన్నప్పుడు, యీ షాపులో నేగదూ బోల్తాపడింది... అదనంగా, 5 రూపాయిలు అంటకట్టింది యీ షాపేకదూ... అంతేలే... మోసం.... పచ్చి మోసం... యింత లేసి పెద్ద అద్దం బీరువాలు పెట్టుకొని, వెళ్లినవెంటనే, అతి మర్యాద చూపే యీ షాపువాళ్లు మోసంచేయకేమిచేస్తారులే... ఎవరికి చేస్తారు... రమణరావులాంటి వాళ్లకు చేస్తారు. ఆ షాపువాడి మాటలకు అయిసైపోయి ప్రక్కషాపులలో వాకబు చేయకుండా కొనేవాడికి చేస్తారు... అంతేగాని నన్నెలా బోల్తాకొట్టించగలరు...... పోనీలే ఎందుకైనా మంచిది. వెళ్ళక వెళ్ళక యీ కొట్టులోనికా వెళ్ళడము... యింకొక కొట్టుకుపోతే ఎందుకైనా మంచిది." అని ఆలోచిస్తూ నడుస్తుండగా ప్రక్క కొట్టు షోరూములలోనున్న బొమ్మలు నన్ను వెక్కిరిస్తున్నట్లు చూస్తున్నవి..." ఆహా! ఏమి బట్టలు... ఏమి చీరలు...... బయటే యింత అట్టహాసంగావుందిగదా యింక లోపల యింకెంత మంచిరకాలున్నాయో...... వుంటాయి. వుంటాయి. ఎంతైనా మంచి రకాలూ వుంటాయి. మంచిబోల్తాకూడా వుంటుంది. ఎంత అట్టహాసమువుంటే, అంత మోసమని ఎవరో పెద్దలుచెప్పినట్లు చిన్న జ్ఞాపకం... పెద్దలేంటి...... వేమనగారే చెప్పారు...... మేడిపండు చూడమేలిమై యుండును, పొట్టవిప్పిచూడ, పురుగులుండు"నని. అంతేలే. అదంతా నిజం. ఇంత పెద్ద కొట్టులో ఎంతైనా మోసముంటుంది... లేకపోతే ఎందుకింత అట్టహాసం యీ షోరూములకింత తగలెట్టాలా..." అని ఆలోచించుకుంటూ ఫర్లాంగుదూర మొచ్చేసరికి మెర్క్యురీలైట్లలో మెరిసిపోతున్న "బూల్‌చంద్ హీరాచంద్" షాపుదగ్గర కొచ్చాను. అప్పుడే కార్ల మీద ఎవరో వచ్చి లోనికి దర్జాగా పోతున్నారు... "ధనవంతులు కాబట్టి దర్జాగా పోతున్నారు... నాలాంటి సామాన్యులు లోనికి వెళ్ళగలరా. ఇంత హుందాతనంగా, యింత నగిషీగా యీ షాపుందిగదా, ఎవరు వెళ్తారని యీ అట్టహాసమంతా... సామాన్యుడెవ్వడూ సాహసించలేడుగా... ఐతే ఖరీదైన మను

(34-వ పేజీ చూడండి)


## అతిమూత్ర వ్యాధి నెమ్మదించును

మూత్రంలో చక్కెరపోవటం అతిమూత్ర వ్యాధి (DIABETES) అంటారు. ఇది ఎంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే, దీని పాలబడినవారు ఆరోజుకారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి ఎక్కువగా దాహం, ఆకలి, తరచుగా చక్కెరతోగాని, లేక చక్కెరలేకుండగాని మూత్రం బయలు వెడలటము, దురద మొదలైనవి. వీనస్ ఛారమ్ అనేక సంవత్సరముల పరిశోధనల ఫలితంగా తయారు కాబడినది. దీన్ని వాడటంవల్ల వేనకు వేల మందిమృత్యుముఖమునుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవలేక మూడవ రోజునుండేమూత్రంలోచక్కెర తగ్గించి. అత్యధిక మూత్రంకూడా నివారిస్తుంది. మూడురోజుల తర్వాత మీకు బాగా తేలిక ఇస్తుంది. దీనికి పత్యంలేదు. ఇన్‌జెక్షన్లు అవసరం లేదు. వివరములు గల ఇంగ్లీషు కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపెదము.


50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు.
ప్యాకింగు పోస్టేజి ఉచితము.

Venus Research Laboratory(A,P,W)
P. O. Box No. 587, Calcutta.

# ★ శ్రీమతికి చీర కొనాలి ★

(19-వ పేజీ తరువాయి)

ష్యులు, ఖరీదైన కార్లలో వచ్చి, ఖరీదైన యీషాపు బట్టలు కొంటారనుకుంటా... లేక పోతే సామాన్యులు సాహసించలేని యీషాపెలా నిలబడింద... ధనవంతుల దర్జాలకు ఆ బట్టలన్నీ అవసరమే... రబ్బరుబొమ్మల కెంత అలంకారము చేశారు... పైగా వస్తిన వారి కెంతో మర్యాద చేస్తారట... కాఫీ యిస్తారట...యివ్వరూ, ఆ మాత్రము కాఫీ ఎరచూపి మరి ఎంత లాభము తీస్తారో... యింతలో మరొక కారొచ్చింది...వాళ్ళూ ధనవంతులే... కాదు కాదు. ఆ కారులో దిగుతున్న అమ్మాయే మెడిసిన్ చదువుతోందని మా స్నేహితుడు చెప్పినట్లుగా జ్ఞాపకం యం. బి. చదువుతున్న అమ్మాయి ఎంతైనా ఖరీదు చీరలు కటగలదు... వాళ్ళూ ధనవంతులే... కాబట్టే యీ షాపులోనికి వెళ్తున్నారు... ఇంతకీ యీ షాపులో ఏ వస్తువా మా స్నేహితు లెవ్వరూ కొనినట్లు, చెప్పినట్లు జ్ఞాపకము లేదే... అంటే వాళ్ళుగూడ నాలాగే భయపడిపోయివుంటారు... అంతే అయివుండాలి." అని అనుకొని నడుస్తూవుండగా "ఏమిరా, యిలా తిరుగుతున్నావు, యింతకీ నీవు వచ్చిన పని ఏమైంది?" అని నా చిన్ననాటి మిత్రుడు సుందరరావు నన్ను ప్రశ్నించేసరికి "ఆ, ఏమవుతుందిలే, మనకు ఎప్పుడు నసీబువుంటే అప్పుడే వస్తుంది ఉద్యోగం." అని ముక్తసరిగా జవాబుచెప్పాను. "ఆ అలాగా. అయితే, యీ గోడౌంగుకు సర్వేచేస్తున్నావురా" అని అడగగానే "చీర కొందామని వచ్చానురా...ఎక్కడా బేరముకుదర లేదు... కుదిరినా రకము నచ్చ లేదు" స్టోర్సుకు పోదాం, పదరా, సరసమైన ధరలని తీసుకుపోయాడు. ఇద్దరమూ మాకున్న బట్టల జ్ఞానముతో ఎగా దిగా కదిపిచూసి, వాళ్ళు చెప్పిన బట్టల భాషను అర్థముచేసుకొని, షాపువాని నమ్మకముమీద నాకు నాజూగా కనిపించే చీర ఒకటి తీసుకున్నా. పని చూసుకొని పట్టణమునుంచి బయలుదేరి యిల్లుచేరుకున్నా. ఆయాసమంతా తీర్చుకొని, అవసరమైన కాలకృత్యాలన్నీ ముగించి, భోజనందగ్గర కూర్చునేసరికి, మా శ్రీమతి సందర్భానుసారంగా, తగు ప్రశ్నలు, తనకు నచ్చిన సమాధానం రావాలని అనేకం వేసింది. కాని అమాంతంగా ఒక్కసారి నా ప్రజ్ఞ చూపెట్టుదామన్న ధోరణిలో చమత్కారముగా నేనూ నెట్టుకు వచ్చినాను. ఇంతలో భోజనం పూర్తయిపోయింది. సంచిలోవున్న, షాపువాడి కవరు బయటికితీసి చూపించాను. మా ఆవిడ మరీ ఆత్రుతపడింది. ఆ ఆత్రుతలో నా చేతికవరు తానే స్వయంగా లాక్కొని తానేచింపి, ఎగా దిగా చూసి...ఒక్క నిట్టూర్పు వగులుతూ "ఇంతేనా...ఇదా దొరికింది మీకు అంత పెద్ద పట్టణములో...యీ రంగేమిటి యీ అంచు యిలా వుందేం...యింతకూ యీ రంగు ఉతుకుకు నిలుస్తుందా...చీ చీ ఆ రంగు నాకక్కరలే...మీరే పెటిలో పెట్టుకు దాచండి...కాశీవెళ్లి గాడిదను తెచ్చినట్లు, అంత పెద్ద పటణముపోయి, యీ చీరా శేవషము... సరిగదా చీర ఊసే నేనెత్తలేదు గా... మంచి జాకెట్టుగుడ్డ లేమైనా తెమ్మన్నాను"... అని నా చీరల సెలక్షనమీద లెక్చరుకొట్టేసరికి "నేనెందుకు కొన్నాను దేవుడా యీ చీర, మా శ్రీమతి చెప్పినట్లు ఆ జాకెట్టుగుడ్డలేవో కొని తెస్తే, యీ లెక్చరంతా లేకపోయి వుండునని నా అతి తెలివికి, అమాయకత్వానికి నేనే సిగ్గుపడి ఊరుకున్నాను. మరి మా యిద్దరిమధ్య ఉద్యోగాన్వేషణా ఫలితం గురించి, రాత్రివరకు చర్చయే రాలేదు. ★




అధైర్యపడవద్దు

శాస్త్రీయమైన, నిజమైన SEX—ADVICE పొందవచ్చును. మీకు ఉంటుకొన్న లక్షణములు వ్రాయుచూ, యింకా వివరాలకు కవరు పంపేది.

డాక్టరు రత్నంసన్స్, (Estd 1904)
మలకపేట బిల్డింగ్సు, హైద్రాబాద్ - 2.
(దక్కన్)